టీఎన్జీఓ అధ్యక్షుడికి సన్మానం

మంచిర్యాల : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరిని టీఎన్జీవో సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆదేశాల మేరకు జిల్లాలో వేగంగా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సభ్యత్వాలను తొంబై శాతం పూర్తి చేసి సంఘం సభ్యుల సమస్యలు తీర్చడంలో ముందు నిలుస్తున్న సందర్భంగా శ్రీహరిని సన్మానించినట్లు సభ్యులు పేర్కొన్నారు. కోశాధికారి శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, కేజియారాణి, శ్రీనివాస్, రామ్‌కుమార్, అంజయ్య, నరేందర్, సంయుక్త కార్యదర్శిలు సునీత, పబ్లిసిటీ సెక్రటరీ యూసఫ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్, ప్రణవానంద్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
ఆదిలాబాద్

1

శనివారం | ఫిబ్రవరి 01, 2025 | www.navatelangana.com

ఉద్యోగ విరమణ సహజమే

ఆదిలాబాద్‌రూరల్ : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని, వృత్తిలో ఉన్నప్పుడు చేసిన పనులు ఎల్లకాలం గుర్తుండి పోతాయని డీఈఓ ప్రణీత అన్నారు. ఆదిలాబాద్ మండలంలోని బంగారుగూడ ప్రధానోపాధ్యాయులు మంద అశోక్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా డీఈవో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఫొటో చిత్రపటం అందించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి అంకితభావంతో పనిచేశారని తెలిపారు. చాలా శ్రమపడి పాఠశాలను అందంగా తీర్చిదిద్దడానికి తన కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. తన శేష జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈఓలు సోమయ్య, కంటె నర్సయ్య, వీరేష్, రిటైర్డ్ హెచ్ఎం ముజఫర్, ప్రధానోపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, గంగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంగారుగూడ కాలనీవాసులు పాల్గొని అన్నదానం చేశారు.



పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-ముథోల్

పదవ తరగతి విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతుల విద్యార్థుల హాజరు పట్టిని పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠాలు సరిగ్గా చెబుతున్నారా అని విద్యార్థులను అడిడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్‌లో గల శ్మశాన వాటిక నిర్మాణంలో కూలీగా పని చేస్తున్న విద్యుత్ షాక్‌కు గురై గురువారం రాత్రి మృతి చెందాడు. పట్టణ ఎస్ఐ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం..తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన కోట సాయి(25) మంచిర్యాలకు చెందిన కాంట్రాక్టర్ చక్రపాణి వద్ద పని చేస్తున్నాడు. శ్మశాన వాటికలో సాయి లారీ డ్రైవర్‌తో కలిసి మట్టిని అన్‌లోడ్ చేస్తుండగా డ్రైవర్ ఉదయ్ నిర్లక్ష్యంగా టిప్పర్ జాకీని పైకి లేపాడు. పైన ఉన్న కరెంట్ తీగలు లారీకి తగలాయి. ఈ క్రమంలో లారీని పట్టుకొని ఉన్న సాయి విద్యుత్ షాక్‌కు గురై కింది పడ్డాడు. స్థానికులు ప్రయివేట్ హాస్పిటల్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి కోట నాగేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్ర మార్కెట్ యార్డులో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని డీఎం ప్రవీణ్‌రెడ్డి ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ ద్వారా కొనుగోళ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కందులకు మద్దతు ధర రూ.7550 ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అరుణ, సీనియర్ ఇన్‌స్పెక్టర్ జలలొద్దీన్, సహకార బ్యాంక్ మేనేజర్ శ్రీలత, ఏఎంసి కార్యదర్శి విఠల్, ఏఓ రవితేజ, సీఈఓలు స్వామి, భూషణ్ పాల్గొన్నారు.

గద్దర్‌కు ఆదివాసీ నాయకుల నివాళి

నవతెలంగాణ - కాసిపేట

దేవాపూర్ పంచాయతీలోని కమ్యూనిటీ హాల్లో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పీడిత ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో ఉద్యమాలు నడిపించిన పోరాట యోధుడు గద్దర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, ప్రజా సంఘాల నాయకులు బోగె పోశన్న, సీపీఐ(ఎం) నాయకులు ముడిమగుడుల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-తాండూర్

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళి నిబంధనలు పాటించాలని తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వ కార్యాలయాల ఆస్తులకు సంబంధించిన గోడలకు రాజకీయ ప్రకటనలను, పోస్టర్లను తొలగించాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాస్ ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ గురించి కార్యదర్శులకు వివరించారు. సోషల్ ఆడిట్‌కు వచ్చే సిబ్బందికి సహకరించాలని కోరారు.

గద్దర్‌ను అవమానించడం సిగ్గు చేటు

నవతెలంగాణ-మంచిర్యాల

ప్రజా గాయకునిగా పేరొందిన గద్దర్‌ను బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ప్రభుత్వాలు కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి పేర్కొన్నారు. పద్మశ్రీ విషయంలో గద్దర్‌ను అవమాన పరిచేలా మాట్లాడిన బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం

నవతెలంగాణ-లక్షెట్టిపేట

బీఆర్ఎస్ ఆత్మీయ సత్కారం సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్‌లను తెలంగాణ భవన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్‌రావు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు కె శివకుమార్ కోరారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ పట్టభద్రుడు ఈ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు చేసుకోని వారు ఫిబ్రవరి రెండో తేదీ వరకు నమోదు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజోపయోగ పథకాలను విడమర్చి చెపుతూ పట్టభద్రులు బీజేపీ వైపు మొగ్గు చూపేలా చూడాలని అన్నారు. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిలను రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్‌లోయ, చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల శ్రీనివాస్, గజ్జల లక్ష్మణ్, సౌరభ్, కొండ తిరుపతి, సిహెచ్ అనిల్, రాజేందర్ జంజోడ్, సింగం సదానందం, రాణి, ప్రణయ్, సంతోష్‌ఠాకూర్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

దివ్యాంగుల పునరావస పథక గడువు పొడిగింపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

దివ్యాంగులు పునరావాస కోసం ఉద్దేశించిన పథకం గడువును ఫిబ్రవరి 12 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక స్వావలంబనతో సాధారణ జీవనం గడిపేందుకు వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలను స్థాపించుకొని జీవనోపాధి పొందేందుకు ఉపాధి, పునరావాస పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. బ్యాంక్ లింకేజీ లేకుండా నేరుగా రూ.50వేలు అందిస్తామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 16 యూనిట్ల ద్వారా 8 లక్షల రూపాయల రాయితీ మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారుల ఎంపిక ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు కనీసం 40 శాతం దివ్యాంగత్వం, 21-55 సంఏఎల వయస్సు కలిగి ఉండాలని, వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని పేర్కొన్నారు. అర్హత గల దివ్యాంగులు ఫిబ్రవరి 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నేడు మార్కండేయ జయంతి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మార్కండేయ జయంతిని పురస్కరించుకొని శనివారం కాగజ్‌నగర్ పట్టణం ఓల్డ్‌కాలనీలోని ఉమా మహేశ్వర్ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమం, భజన సంకీర్తన, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సమస్యలపై గళం..పరిష్కారానికి హామీ..!

- విద్యా..ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో వెనుకబడి ఉన్నాం
- రుణాలు అందించడంలో బ్యాంకర్ల మద్దతు లేదు
- దర్బార్‌లో సమస్యలు విన్నవించిన తొమ్మిది తెగల నాయకులు
- పరిశీలించి పరిష్కరిస్తామని ఉన్నతాధికారుల భరోసా
- ఎన్నికల కోడ్ కారణంగా కొద్దిసేపు తలెత్తిన గందరగోళం
- ప్రజాప్రతినిధులు రావడంతో సభ నుంచి వెళ్లిపోయిన అధికారులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఇంద్రవెల్లి

'సార్..అనేక ఏండ్లుగా దర్బార్ నిర్వహిస్తున్నారు..ఇందులో తాము ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి అర్జీలు అందజేస్తున్నాం.. కానీ పరిష్కారం మాత్రం కావడం లేదు. కనీసం వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి..మిగితావి ఎందుకు కావడం లేదు.. ఇందుకు గల కారణమేంటీ..?తదితర వివరాలేమీ తమకు తెలియడం లేదు. ఈ అర్జీల ప్రక్రియ ఓ ప్రహసనంలా మారుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం..ఉన్నతాధికారులు దృష్టిసారించి తమ సమస్యలు పరిష్కరించాలి.' అని తొమ్మిది ఆదివాసీ తెగలకు చెందిన నాయకులు వాపోయారు. అటవీ అనుమతులు రాకపోవడం మూలంగా అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని.. ఇప్పపువ్వు, కట్టెల కోసం అడవిలోకి వెళ్తే అధికారులు రానీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణాల మంజూరులోనూ బ్యాంకర్లు ఏ మాత్రమూ పట్టించుకోవడంలేదని, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రంగా వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు. గిరివికాసం, ట్రైకార్ రుణాలు సైతం అందించడం లేదని తెలిపారు. వీటిని పరిగణనలోకి తీసుకొని మాకు అండగా నిలబడాలని.. దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వీరి వినతికి ఉన్నతాధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో అధికారికంగా నాగోబా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బూగుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలదేవి, డీఎఫ్ఓ ప్రశాంత్‌బాజీరావు పాటిల్, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఏఎస్పీ కాజల్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్



మాలవీయ, ఆలయ పీఠాధిపతి వెంకట్‌రావు, చైర్మెన్ ఆనంద్‌రావు, ఉద్యోగ సంఘం నాయకులు మనోహర్, మేస్రం శేఖర్ తదితరులున్నారు.

అర్జీలను పరిష్కరించేందుకు కృషి : రాజర్షిషా, జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్

దేశంలోనే ఈ జాతరను ప్రత్యేక గుర్తింపు ఉంది. నాగోబా దర్బార్ సందర్భంగా వచ్చిన అర్జీలను తప్పకుండా పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తాం. ఇప్పటికే ఆదివాసీ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం వివిధ పనులు చేపట్టాం. విద్యా, వైద్య రంగాలను మరింత మెరుగుపరుస్తాం. పోషణమిత్రలో భాగంగా రక్తహీనత నివారిస్తున్నాం. పీవీటీవీ ప్రాంతాల్లో ఇప్పటికే మొబైల్ మెడికల్ యూనిట్‌లను సమకూర్చి కొందరికి ఉపాధి కల్పిస్తున్నాం. కెరీర్‌గైడెన్స్, జాబ్ మేళాలు నిర్వహించాం. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు విరాసత్ సమస్య ఉంది. త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తాం. సిరికొండ వంతెనకు అటవీ అనుమతులు సాధించాం. కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో కాకుండా మిగితా ప్రాంతాల్లో వివిధ రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నాం. త్వరలోనే ఆదివాసీ పెద్దలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తాం. జాతర ఘనంగా జరగడం చాలా సంతోషంగా ఉందని వివరించారు.

ప్రజల సేవ కోసమే పోలీసులు : గౌస్ ఆలం, ఎస్పీ, ఆదిలాబాద్

నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించడంతో పాటు క్రీడా పోటీలు సైతం నిర్వహించాం. గతంలో ఇక్కడ నక్సల్స్ సమస్య ఉన్న కారణంగా అభివృద్ధి జరగలేదు. ఇప్పుడు ఆ సమస్య లేదు. పోలీసులకు ఇచ్చే శిక్షణ సందర్భంగా ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాల గురించి వివరించాం. ఎవరికైనా సమస్యలు ఉంటే పోలీసుశాఖ ఏర్పాటుచేసిన సహాయ కేంద్రంలో ఫిర్యాదు చేయాలి.



జాతరకు అన్ని సౌకర్యాలు కల్పించాం : ఖుష్బూగుప్తా, ఐటీడీఏ పీఓ

నాగోబా జాతరకు వచ్చే భక్తుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాం. జాతరకు తెలంగాణ నుంచే కాకుండా మహారాష్ట్ర, చత్తీష్‌గడ్ వంటి రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చారు. ఆదివాసీ గిరిజనుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నాం. వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషిచేస్తాం.

అడవికి ఆదివాసులు హక్కుదారులు : ప్రశాంత్ బాజీరావు పాటిల్, డీఎఫ్ఓ

ఆదివాసులు అడవికి హక్కుదారులు. అటవీ అధికారులు ఆదివాసులను కాపాడేందుకు ఉన్నారు. ప్రభుత్వం 90వేల ఎకరాలకు పోడు పట్టాలిచ్చింది. తాగునీటి కోసం కొంత ఇబ్బందిగా ఉందని అటవీ అనుమతుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. టైగర్ రిజర్వ్ ప్రాంతం తప్పితే మిగితా ప్రాంతాల్లో అభివృద్ధి కోసం అటవీ అనుమతులిస్తున్నాం. ముఖ్యంగా అటవీ ఉత్పత్తుల సేకరణకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రం ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు.



దర్బార్‌లో గందరగోళం..!

నాగోబా దర్బార్‌లో కొద్ది సేపు గందరగోళం నెలకొంది. ఎన్నికల కోడ్ కారణంగా అధికారిక సభ కావడంతో కేవలం అధికారులు మాత్రమే పాల్గొన్నారు. ఇతర ప్రజాప్రతినిధులు ఎవరూ పాల్గొనలేదు. సభ ప్రారంభమైన కొద్ది సమయం తర్వాత ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో పాటు ఆ పార్టీ నాయకులు సభ ప్రాంగణంవైపు వస్తున్నారు. వారు సభా స్థలికి సమీపించగానే జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు కుర్చీల్లోంచి లేచి పక్కనున్న గదిలోకి వెళ్లి కూర్చున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు సభ వేదిక ఎక్కకుండా ప్రేక్షకులు కూర్చుండే చోట కూర్చుకున్నారు. కానీ అధికారులు మాత్రం సభ వేదికపైకి వచ్చేందుకు విముఖత చూపించారు. దీంతో కొంత గందరగోళ పరిస్థితి తలెత్తింది. ఓ ఐదు నిమిషాల పాటు ప్రేక్షకుల స్థానంలో కూర్చున్న ప్రజాప్రతినిధులు అక్కడ్నుంచి బయటకు వెళ్లిపోగానే అధికారులు వచ్చి సభను కొనసాగించారు. అనంతరం అధికారిక సభలో అధికారులు, కలెక్టర్ ప్రసంగం ముగిసిన తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్న క్రమంలో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఇతర నాయకులు సభలోకి వచ్చారు. వీరి రాకను గమనించిన ఉన్నతాధికారులు వారితో వేదిక పంచుకోకుండా మళ్లీ పక్కనున్న విశ్రాంతి గదిలోకి వెళ్లి కూర్చున్నారు. ప్రజాప్రతినిధులు సభ నుంచి వెళ్లిపోయే వరకు అధికారులు బయటకు రాలేకపోయారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి

నవతెలంగాణ-మంచిర్యాల

బాలికల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. శుక్రవారం బేటి బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, చదువులపై ప్రత్యేక శ్రద్ధ కలిగి, ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. బాలికలు, మహిళల సంక్షేమం కోసం న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏదైనా సలహా కోసం డిఎల్ఎస్ఎ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 15100లో సంప్రదించాలని తెలిపారు. ప్రతి ఆడపిల్ల సమాజంలో భద్రతాయుతమైన జీవనాన్ని గడిపే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం జిల్లా మహిళా, సంక్షేమ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఆపత్కాల



పరిస్థితిల్లో బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని తెలిపారు. పిల్లల రక్షణ కొరకు పోక్సో చట్టం ద్వారా బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని, బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త సౌజన్య, డిస్ట్రిక్ట్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మహమ్మద్ సందాని, మహిళా సాధికారత కేంద్రం, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి

నవతెలంగాణ - కాసిపేట



విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకొని విజయం సాధించేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి ముక్తవరం వెంటేశ్వర స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫారం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ పరీక్షలోనైనా ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకొని రాసినట్లైతే విద్యార్థులు మంచి మార్కులు పొందుతారన్నారు. అనంతరం కాంప్లెక్స్ హెచ్ఎం సాంబమూర్తి మాట్లాడుతూ ఆన్‌లైన్ ఎగ్జామ్స్ రాయడం ద్వారా భవిష్యత్తులో ఎంసెట్ పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఒక అనుభవంగా పని చేస్తుందన్నారు. టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హరిణి, ధర్మారావుపేట పాఠశాలకు చెందిన కావ్యశ్రీ, కేజీబీవీ పాఠశాలకు చెందిన శివాణిని సన్మానించారు. కార్యక్రమంలో ఎప్టీఎస్ జిల్లా నాయకులు రాజేశం, సమన్వయకర్తలు అన్నం రమణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, స్వర్ణ, సంతోష్, పల్లె కృష్ణ గోపాల్‌రావు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. 2023 ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారంటీలతో పాటు మొత్తం 420 హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇందులో ఒకటి అర వాగ్దానాలు తప్ప అత్యధికం అలాగే ఉన్నాయన్నారు. రైతులకు చేస్తానన్న రుణమాఫీ ఇంకా సగానికి సగం అమలు కాలేదన్నారు. రైతుబంధు ఎకరాకు రూ.15000 ఇస్తానని రూ.12000 మాత్రమే ప్రకటించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లో ప్రజా ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించ తలపెట్టామని, అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చాంద్‌పాషా, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బండారి తిరుపతి, పోశం, శ్రీనివాస్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు లెనిన్, నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

బీసీ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మంచిర్యాల

ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరగనున్న బీసీ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని బీసీ ఐక్యవేదిక నాయకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమ కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య మాట్లాడుతూ ఆదివారం వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బీసీ యుద్ధభేరి సభ ద్వారా బీసీల హక్కుల పత్రాన్ని బీసీ నాయకులు ఆవిష్కరించనున్నారని తెలిపారు. దేశ జనాభాలో మెజార్టీ వర్గంగా ఉన్న బీసీల హక్కులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

జాతీయ స్థాయి కులగణన చేపట్టాలనే బీసీల డిమాండ్‌ను నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇకనైనా ఒప్పుకోవాలని కోరారు. మహాత్మా ఫూలే చూపిన బాటలో తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించడానికి బీసీ వర్గాలు సిద్ధం కావాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం



బీసీల రిజర్వేషన్లు కేటాయించాకే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందుకు పోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్యవేదిక జిల్లా కమిటీ సభ్యులు చలమల్ల అంజయ్య, బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితి నాయకులు మోతే రామదాసు, సీనియర్ న్యాయవాది పేరం రాజయ్య, బీసీ నాయకులు మొగిళి తిరుపతి, వడ్డే రాజమౌళి, రవూఫ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | ఫిబ్రవరి 01, 2025 | www.navatelangana.com

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కడెం

మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో అంబారిపేట్ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన



విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని, పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌లో కొమ్ము అంజలి, ప్రథమ స్థానం, పెరగాని సంజయ్ తృతీయ స్థానం సాధించారని తెలిపారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు డి.సురేఖ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈఓ

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

మండలంలోని ముజ్గి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం డీఈఓ పి.రామారావు సందర్శించారు. పాఠశాలలోని ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల పఠనా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలు, ప్రగతి నివేదికలు, మధ్యాహ్న భోజనం, పలు అంశాలను పరిశీలించారు.



కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి



నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

కేంద్రం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సాధన కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫిబ్రవరి 1వ తేదిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో వెనకబడిన ఆదిలాబాద్‌కు బడ్జెట్‌లో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. వెనకబడిన జిల్లాగా పేరొందిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేయాలంటే ముఖ్యంగా మూతపడిన సీసీఐని తెరిపించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణానికి, ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వేలైన్ మంజూరుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ స్పష్టం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ, టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకుడు బండి దత్త్రాత్రి డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు బీజేపీ రుణపడి ఉందని, ఇక్కడి నుంచి రెండు సార్లు ఎంపీ స్థానాలతో పాటు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది ఎమ్మెల్యేల్లో నలుగురు ఉమ్మడి జిల్లాకు చెందిన వారే ఉన్నారన్నారని వక్తలు తెలిపారు. కేంద్రం ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో అధిక నిధులు తీసుకురావడంతో పాటు సీసీఐ పున్ణ ప్రారంభంపై ఎంపీ, ఎమ్మెల్యేలు కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. లేని పక్షంలో పోరాటం చేయాలని వారికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గెలిపించిన ప్రజలే ఓడిస్తారన్న విషయాన్ని గ్రహించాలని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు చిల్కా దేవిదాస్, సీపీఎం(ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వెంకట్, సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు లంక రాఘవులు, లోకారి పోశెట్టి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి లంక జమున, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆర్.మంజుల, ఆర్.సురేందర్, కే.ఆశన్న, ఎస్.స్వామి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, కోశాధికారి సునీత పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలాజీ హోమ్స్ కాలనీలో శ్రీహనుమాన్ మందిరం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఆలయ శంకుస్థాపనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలని సూచించారు. నిత్యజీవితంలో ప్రతిరోజు సాధ్యమైనంతవరకు గుడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మయూర్ చంద్ర, అశోక్‌రెడ్డి, గంద్రత్ మహేందర్, కార్తీక్, గంగాధర్, శివ, కాలనీవాసులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ : వృద్ధుడి మృతి



నవతెలంగాణ-బోథ్

మండలంలోని పొచ్చర క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిర్మల్ జిల్లా చిట్యాలకు చెందిన ఏనుగు లక్ష్మారెడ్డి దన్నూర్(బి) గ్రామంలో ఉన్న తమ బంధువుల వద్దకు ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో బోథ్ నుంచి అదిలాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, బోథ్‌కు వస్తున్నా అటో ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏనుగు లక్ష్మారెడ్డి(60) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో డ్రైవర్‌తో పాటు మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో రిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం వల్లే రహదారులకు అడ్డంకులు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కేంద్రప్రభుత్వం వల్లే ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు రహదారుల నిర్మాణాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా దర్బార్‌కు హాజరయ్యారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కంది శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ నాగోబా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ఆమెకు పూర్ణ కుంభంతో హారతినిచ్చారు. నాగోబా ఆలయ ప్రాంగణంలో నాగోబా మెమోంటోతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసులు తమ సంస్కృతి, సాంప్రదాయాలతో నాగోబా జాతర జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. కేంద్రప్రభుత్వం చట్టాల వలనే ఏజన్సీ ప్రాంతంలోని అనేక గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి అడ్డంకులు కలుగుతున్నాయన్నారు. ఏజన్సీలో రిజర్వ్ టైగర్‌జోన్ పేరిట ఆదివాసుల హక్కులకు భంగం కలుగుతుందని అన్నారు. మారుమూల గూడేలకు రోడ్ల నిర్మాణానికి అవరోధాలు ఏర్పడుతున్నాయని, దీని కోసం తాను రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి త్వరలోనే అనుమతులు తీసుకుని, పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సత్తు మల్లేష్, ఆడే గజేందర్ ఉన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే నిధులు ఖర్చు చేయలేదు....

గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే నాగోబా గుడికి నిధులున్నా వాటిని ఖర్చు చేయలేదని, ఎంపీ గోడం నగేష్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతరకు హాజరయ్యారు. ముందుగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ మెస్రం ఆనంద్ రావ్, మెస్రం వంశీయులు వారికి నాగోబా మోమెంటోను అందచేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మెస్రం వంశీయులు ప్రతి ఏటా పుష్య మాసంలో సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం నాగోబాను పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తాను గతంలో ఎంపీగా ఉన్నప్పుడు దేవాదాయశాఖ ద్వారా దేవాలయ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేశామన్నారు. మెస్రం వంశీయులు గర్భగుడి నిర్మాణానికి రూ.5.50 కోట్ల నిధులను విరాళంగా సేకరించి, నిర్మించడం జరిగిందన్నారు. 2019లో రూ.6కోట్లతో గుడి గోపురాలు, ప్రాకార మండపం నిర్మించడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాల కింద అతిథి గృహంతో ఇతర అభివృద్ధి పనులకోసం రూ.6.0 కోట్ల నిధులు మంజూరైన ఆ ప్రభుత్వం నిర్లక్ష్యం, అధికారుల పర్యేక్షణ లోపం కారణంగా నిధులను ఖర్చుచేయలేదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతో తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పుష్పలత, రాజు, మాజీ ఆలయ చైర్మెన్ మెస్రం తుకారాం, దీపక్ సింగ్ షేకావత్, జైస్వాల్, శివకుమార్ ఉన్నారు.



మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో జిల్లా పరిషత్ మన్మద్ పాఠశాలకు చెందిన సంజన ప్రథమ స్థానము, అభినయ తృతీయ స్థానం, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల రాజురా పాఠశాలకు చెందిన సాయి తేజ ద్వితీయ స్థానంలో నిలిచారని టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు దేవేందర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, కాశీరాం, శ్రీనివాసరావు, అర్చన, రాధిక పాల్గొన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి



నవతెలంగాణ-కుభీర్

గ్రామంలో ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీఓ సూచించారు. శుక్రవారం మండలంలోని జంగావ్ గ్రామంలో ఎంపీడీఓ నవనీత్ కుమార్, ఎంపీఓ మోహన్‌సింగ్ గ్రామాన్ని సందర్శించారు. దీంతో గ్రామంలో ఉన్న మురికి కాలువలు, శెగ్రిగేషన్ షెడ్, సానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటిక్కపుడు పరిశీలించి, గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అయన వెంట పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఎంపీఓ మోహన్ సింగ్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్లకు తృతీయ స్థానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

68వ తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి 29 నుంచి 31 వరకు మెదక్ జిల్లా తూప్రాన్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉమ్మడి జిల్లా బాల, బాలికల జట్లు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. తృతీయ స్థానం కోసం హోరాహోరీగా జరిగిన పోరులో బాలుర విభాగంలో కరీంనగర్ జట్టును ఓడించగా, అటు బాలికల జట్టు మెదక్‌పై గెలుపొంది మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు కోచ్ మేనేజర్లు స్నేహ కుమారి, భవ్యత, నగేష్, రాజశేఖర్ తెలిపారని ఆదిలాబాద్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి కాంతారావు పేర్కొన్నారు. జిల్లా బాలబాలికల జట్లు తృతీయ స్థానం కైవసం చేసుకోవడం పట్ల డీఈఓ టి.ప్రణీత, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తు, సురక్షితంగా వాహనదారులు గమ్యస్థానాలకు చేరుకోవాలని ఇన్‌చార్జి డీటీసీ దుర్గ ప్రసాద్ అన్నారు. జనవరి 1 నుంచి 31వ తేది వరకు రవాణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపును పట్టణంలోని టీడబ్ల్యూఆర్ జేసీలో నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅథితిగా హాజరై విద్యార్థులతో కలిసి బెలూన్‌లను గాలిలో వదిలారు. అనంతరం రోడ్డు భద్రత, ప్రమాద రహిత డ్రైవింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీటీసీ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై నెల రోజుల పాటు రవాణశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాలుగా అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్టుతో పాటు ఆయా పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు, టూ కే రన్ లాంటి కార్యక్రలమాను నిర్వహించామని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా ఇండ్లకు చేరుకునేలా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు కూడా నియమనిబంధనలను తెలుసుకుంటూ తల్లిదండ్రులు చుట్టూ పక్కల వారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ అల్లి శ్రీనివాస్, ఏఎంవీఐలు రవీందర్, హరింద్ర, ఫణిధర్, టీడబ్ల్యూఆర్ జేసీ ప్రిన్సిపాల్ అనిల్, కానిస్టేబుళ్లు మంజు, భార్గవి, ప్రేమ్ కుమార్, మోయిస్, కలీం ఉన్నారు.

ఏకాగ్రత చూపిస్తూ జీవితంలో రాణించాలి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఏకాగ్రత చూపిస్తూ, జీవితంలో రాణించాలని డీఈఓ రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీఓ భవన్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కౌమార విద్య హెచ్ఐవీ ఎయిడ్స్‌పై పోస్టర్ మేళా కార్యక్రమంలో మొదటి బహుమతి హర్షిత కేజీబీవీ దిలావర్‌పూర్, రెండవ బహుమతి శిరాగ్వి వాసవి హై స్కూల్ భైంసా, కన్సోలేషన్ బహుమతి సృజన్ కుమార్ జడ్పీహెచ్ఎస్ పారుపల్లి, విజేతలుగా నిలిచిన వారికి

● **డీఈఓ రామారావు**

ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ రామారావు మెమోంటోలను పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కౌమారదశలో ఒత్తిడిలకు ఒడిదుడుకులకు లోను కాకుండా క్రమశిక్షణతో ఉండాలన్నారు. ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చక్కటి ఆరోగ్యపు అలవాట్లు పాటించాలన్నారు. చదువులో ఏకాగ్రత చూపిస్తూ జీవితంలో రాణించాలని కోరారు. కార్యక్రమానికి జీవశాస్త్ర ఉపాధ్యాయులు చక్కటి జీవన నైపుణ్యాలను విద్యార్థులకు తరగతి గదిలో బోధిస్తూ, దూరలవాట్లకు లోను కాకుండా చదువు నేర్చుకునేలా దిశా నిర్దేశం చేయాలన్నారు. గురువు, తల్లిదండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్, డి.మోహన్‌రావు, ఎన్సీసీ కోఆర్డినేటర్, విజయ్ కుమార్, ఎంఈఓ, వినోద్ కుమార్ డీఎస్ఓ, గంగా సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్ కౌన్సెలింగ్ శిక్షణ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ పట్టణంలోని పంచశీల్ బీఎడ్ కళాశాలలో రెండు రోజుల పాటు కెరీర్ గైడెన్స్ కౌన్సెలింగ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు శుక్రవారం డీఈఓ రామారావు తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు తరగతులకు హాజరుకావాలన్నారు. ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎల్లవేళలా తోడుగా ఉండి, వారు మానసికంగా ధృడంగా ఉండేలా, వారికి బోధన చేయాలని, వారికి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎలా స్థిరపడాలో మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ చేతులెత్తి, ఈ విద్యా సంవత్సరంలో కూడా పదో తరగతిలో 100శాతం ఉత్తమ ఫలితాలతో జిల్లాను మూడోసారి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపి, హ్యాట్రిక్ సాధిస్తామని ముక్త కంఠంతో చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త నర్సయ్య, ఎంఈఓ వెంకట రమణారెడ్డి, మార్గదర్శకులు డా.చిన్నయ్య, భూమన్న యాదవ్, దయానంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రారంభమైన ప్రాక్టికల్ పరీక్షలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆంగ్లం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి కళ్యాణి కాగజ్‌నగర్‌లో పరీక్ష సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి రోజు 4807 మంది విద్యార్థులకు 4445 మంది విద్యార్థులు హాజరు కాగా, 362 మంది గైర్హాజరయ్యారన్నారు. శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆంగ్లం ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని, విద్యార్థులు గైర్హాజరైతే ఫెయిల్ మెమో వస్తుందని పేర్కొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆసిఫాబాద్ డిపో పరిధిలో గత 30 ఏండ్లుగా ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా విధులు చేపడుతున్న ముగ్గురు డ్రైవర్లను రవాణా శాఖ అధికారి రాంచందర్ సన్మానించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం డిపో మేనేజర్ విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ అనేది ఎంతో నమ్మకమైన సంస్థ అన్నారు. ఆర్టీసీలో డ్రైవర్లుగా పనిచేసే అవకాశం రావడం అదృష్టమన్నారు. ప్రమాద రహిత డ్రైవర్లుగా గుర్తింపు తెచ్చుకోవడం ఎంతో గొప్ప గౌరవమని కితాబునిచ్చారు. ఇందులో ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, గ్యారేజ్ ఇంచార్జి ఉదయ్, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

- మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ బి.శారద



నవతెలంగాణ-కెరమెరి

బాలికల సంరక్షణకు అందరు కలిసికట్టుగా కషి చేయాలని మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ శారద అన్నారు. బేటీ బచావో బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో అమ్మాయిల కంటే అబ్బాయిల శాతం ఎక్కువగా ఉందని అమ్మాయిల శాతాన్ని పెంచడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ముఖ్యంగా హాస్టళ్లలో ఉండే బాలికలు నెలసరి సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇందులో కళాశాల ప్రిన్సిపల్ భారతి, ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ సాగర్ పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్ల గుర్తింపు కార్డుకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్‌లు గుర్తింపు కార్డు, ధ్రువపత్రం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ట్రాన్స్ జెండర్లకు జీవనోపాధి క్రింద వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలను స్థాపించుకొని స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లు సాధారణ జీవనం గడపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దివ్యాంగులు, వయోవద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని పేర్కొన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న 42 మందికి గుర్తింపు కార్డు, ధ్రువపత్రం అందజేసినట్లు, వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవికుమార్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఘనంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని వాసవి మందిరంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు ముదిగొండ రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో బందం సభ్యులు ఒజ్జల నరేష్ శర్మ, వారణాసి సంతోష్, ప్రసాద్, చంద్రశేఖర్ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఉదయం 106 కలశాలతో జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు ఒకే రకమైన వస్త్రాలు ధరించి పెద్ద ఎత్తున ఆలయం నుండి శివ కేశవ్ మందిర్, రావులవాడ, బ్రాహ్మణవాడ, గాంధీ చౌక్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు చేసి, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం ఆలయంలో మంచిర్యాల ఆర్కెస్ట్రా బృంద సభ్యులు మురళి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కమిటీ సభ్యులు గంధం శ్రీనివాస్, చిలువేరు వెంకన్న, తాటిపల్లి అశోక్, గుండ ప్రమోద్, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రావుల శంకర్, మురళీధర్, కోశాధికారి రావుల వెంకటేశ్వర్, పుర ప్రముఖులు మహిళలు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలో కోదండ రామాలయంలో శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఇందులో చిలువేరు భాస్కర్, సత్యనారాయణ, శ్రీనివాస్, సంతోష్, కష్ణ, రామన్న, శంకరయ్య, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- రవాణా శాఖ అధికారి రాంచందర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా రవాణా శాఖ అధికారి రాంచందర్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆటో ర్యాలీకి డిపో మేనేజర్ కష్ణమూర్తి, ఎస్సైలు ప్రశాంత్, రాజేశ్వర్‌తో కలిసి పాల్గొన్నారు. జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. అందరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇందులో ఎంవీఐ మోహన్, ఏఎంవీఐలు రాజమల్లు, విక్రమ్, ట్రాన్స్‌ఫోర్ట్ కానిస్టేబుళ్లు వాజిద్, రవి, హోంగార్డులు సంతోష్, దిలీప్, ఆఫీస్ సబార్డినేట్ పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే పాఠశాలలో అగ్ని ప్రమాదం

- వంట గ్యాస్ లీకై మంటలు
- సంఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్‌బాబు
- ప్రిన్సిపల్ నిర్లక్ష్యమే కారణం : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలుర(చిన్నరాస్పెల్లి) పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పాఠశాలలోని కిచెన్ గదిలో ఉన్న వంట గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పాఠశాలలోని విద్యార్థులను బయటకు పంపించారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం మధ్యాహ్నం ఒంటి గంటకు విద్యార్థులు భోజనం చేసిన అనంతరం సాయంత్రం కోసం సిబ్బంది వంట చేస్తున్నారు. సుమారు రెండు గంటల సమయంలో కిచెన్ గదిలో నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన విద్యార్థులు వెంటనే రోడ్డు మీదికి పరుగులు తీశారు. సిబ్బంది ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా ఫైరింజన్ వచ్చి మంటలను ఆర్పివేసింది. ఈ ఘటనలో వంట గదిలోని నిత్యావసర వస్తువులతో పాటు కిచెన్ గది తలుపు దగ్ధమైంది. కరెంట్ వైర్లు కాలిపోయాయి. గ్యాస్ సిబ్బందికి సమాచారం అందించగా వాళ్లు వచ్చి సిలిండర్‌ను పరిశీలించారు. కాలం చెల్లిన రెగ్యులేటర్, పైపును వాడడమే ఈ ప్రమాదానికి కారణమని వెల్లడించారు. సంఘటనాస్థలాన్ని సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సందర్శించి ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దీనిని గురుకులాల సొసైటీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయి





శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

నిర్లక్ష్యం ఎవరిది?

ఈ ఘటనలో నిర్లక్ష్యం ఎవరిదైనా తృటిలో ప్రమాదం తప్పినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకుంటున్నారు. వందల మంది విద్యార్థులు ఉన్న వసతి గృహంలోని వంట గదిలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. వందల మందికి వంట చేయాల్సి ఉండడంతో వసతిగృహాలలో హై ప్రెషర్ రెగ్యులేటర్‌లు వాడుతారు. వీటిని ఖచ్చితంగా ఆరు నెలలకోసారి మార్చాల్సి ఉంటుంది. రెగ్యులేటర్‌తో పాటు సిలిండర్ నుండి స్టవ్‌కు అమర్చే పైపును కూడా మార్చాల్సి ఉంటుంది. ఇక స్టవ్‌ను కూడా ఖచ్చితంగా ఏడాదికోసారి మార్చాలి. వీటన్నింటిని పర్యవేక్షణ చేయాల్సిన ప్రిన్సిపల్ ఇవేవీ పట్టనట్లుగా వ్యవహరించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రిన్సిపాలే బాధ్యత వహించాలి : ఎస్ఎఫ్ఐ

జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనకు ప్రిన్సిపలే బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ ఆరోపించారు. శుక్రవారం పాఠశాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రెగ్యులేటర్, పైపు నాసిరకంగా ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, దీనిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసి మార్చాల్సిన సిబ్బంది నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఈ పాఠశాలలో తరచుగా ఘటనలు జరుగుతున్నాయని, అయినా ప్రిన్సిపల్‌పై, సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపవడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. ప్రమాద ఘటనపై విచారణ జరిపి ప్రిన్సిపాల్‌తో పాటు సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యులు కొట్రంగి కార్తీక్ ఉన్నారు.

వెదురు వస్తువుల తయారీతో ఆర్థిక అభివృద్ధి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వెదురు వస్తువుల తయారీతో సంఘాల ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మండలంలోని సాలెగూడ గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న వెదురు ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వెదురుతో వినూత్న వస్తువులు తయారు చేసేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. యూనిట్ పూర్తి చేసేలోపు అవసరమైన వెదురు నిల్వల సేకరణకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. నాణ్యమైన పరికరాలను ఉపయోగించాలని, పరికరాల వినియోగంలో భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి రామకష్ణ తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి వంటశాల తో పాటు విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. గిరిజన విద్యార్థుల అభివద్ధి కోసం కషి చేయాలన్నారు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. పలు సమస్యలు ఆయన దష్టికి తీసుకురాగా పరిష్కారం కోసం తన వంతుగా కషి చేస్తానన్నారు. ఆయన వెంట కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈజ్‌గాం శివాలయంలో చోరీ

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
- కాగజ్‌నగర్‌లోని ఉమా మహేశ్వర మార్కండేయ ఆలయంలోనూ..



దొంగతనానికి ముందు రాగి కలశం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మండలంలోని ఈజ్‌గాంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శివమల్లన్నస్వామి ఆలయంలో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గత నెల 27న రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోనికి ప్రవేశించి గర్భగుడిలో శివలింగంపై ఉన్న రాగి కలశం దొంగిలించినట్లు తెలుస్తోంది. దీనిని గోప్యంగా ఉంచడం పలు అనుమానాలు తావిస్తోంది. ఆలయంలోనికి చొరబడ్డ వ్యక్తులు ఈ ఒక్కదాన్నే దొంగిలించారా, లేక ఇంకా ఏమైనా చోరీకి గురయ్యాయా అనేది తెలియరావడం లేదు. ఆలయంలో సీసీ కెమెరాలు ఉన్నా వాటి వైర్లను కట్ చేసి మరీ దొంగలు ఆలయంలోనికి వచ్చినట్లు సమాచారం. ప్రతీ రోజు ఆలయంలో ఇద్దరు వాచ్‌మెన్‌లు ఉంటారు. వారి కళ్లు గప్పి వ్యక్తులు ఆలయంలోనికి ఎలా వచ్చారనేది తెలియరావడం లేదు. దీనిపై ఆలయ ఈఓ వేణుగోపాల్‌గుప్తాను వివరణ కోరగా చోరీ జరిగిన మాట వాస్తవమేనని అన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శివలింగంపై ఉన్న రాగి కలశం మాత్రమే చోరీకి గురైందని, అదే సమయంలో వాచ్‌మెన్‌లు లేవడంతో దొంగలు పరారీ అయ్యారని ఆయన తెలిపారు.

తాజాగా మార్కండేయ ఆలయంలో..

తాజాగా శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో పట్టణంలోని ఓల్డ్ కాలనీలో ఉన్న శ్రీ ఉమా మహేశ్వర మార్కండేయ ఆలయంలో కూడా చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోనికి ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లాడు. దీనిపై పోలీసులు విచారణ చేపడుతున్నారు.



చోరీకి గురైన రాగి కలశం

ఉద్యోగ విరమణ వయసు తగ్గిస్తే మంచిది

- టీజీటీటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకాంత్





ఆసిఫాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచకుండా ప్రస్తుతం ఉన్న 61 నుండి 58కు తగ్గిస్తే ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని తెలంగాణ గిరిజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకాంత్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం వర్చువల్ విధానంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా గిరిజన ప్రజలను కాపాడాలని, జీవో నెంబర్.3 పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగ విరమణ వయస్సు 58కి తగ్గించాలని, 45% ఫిట్ మెంటుతో పీఆర్సీ ప్రకటించాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ ప్రవేశపెట్టాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

నూతన కార్యవర్గం

టీజీటీటీఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్షునిగా జాదవ్ కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా బానోత్ అశోక్, గౌరవ అధ్యక్షుడిగా రాము నాయక్, గౌరవ సలహాదారులుగా కనక కర్ణు, మంగ, లక్ష్మి, నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా నాగరాజ్, జనార్దన్, ట్రెజరర్‌గా రాథోడ్ జాగేశ్వర్, కనక కిషన్, మహిళ ఉపాధ్యక్షులుగా ప్రతుష్య, రవిత, జిల్లా కార్యదర్శులుగా సురేష్, రామేశ్వర్, గోపాల్, వినోద్, మహిళ కార్యదర్శులుగా శ్రీదేవి, శ్వేత ఎంపికయ్యారు.

గద్దర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సామాజిక ఉద్యమకారుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోట్నాక భీంరావ్ స్మారక పార్కులో సమత భారత్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్, టిడిపి సీనియర్ నాయకుడు ఆత్మరామ్, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, సమత భారత ఐక్య వేదిక ప్రతినిధి డోంగ్రి ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఉద్యమ కారుడు, గాయకుడు ఎండి ఇర్ఫాన్ మాట్లాడుతూ గద్దర్ సమాజంలో రుగ్మతలను నిర్మూలించడానికి ప్రజలను చైతన్యం చేసేందుకు తన పాటల ద్వారా కృషి చేశారన్నారు. గద్దర్ 77వ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు ఎండి ఇర్ఫాన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీకానంద్, గుడిసెల కార్తీక్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు జాదవ్ రాజేందర్, జై భీమ్ సేన అధ్యక్షుడు జాడి వినోద్, గౌరవ అధ్యక్షుడు జాడి అశోక్, నాయకురాలు చాపిడి శ్రావణి, నాయకులు భీంరావ్‌మావ్, ప్రశాంత్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : ప్రజా యుద్ధ నౌక గుమ్మడి విఠల్‌రావు (గద్దర్) 77వ జయంతి వేడుకలను శుక్రవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా నిరుద్యోగుల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కళాకారులు చేపట్టిన ఆటా పాటా కార్యక్రమం పలువురిని అలరించింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఇన్‌ఛార్జి సంధ్య, కళాకారులు డొంగ్రి సంతోష్, మల్లవేణి రాజు గౌడ్, వేల్పుల కృష్ణ, డ్యాన్సర్ మధు, రణదీర్, ఆకాష్, నాయకులు ఇర్ఫాన్, మేడి కార్తీక్, దుర్గం రాకేష్, సమ్మక్క, ప్రజా సంఘాల నాయకులు జయదేవ్ అబ్రహం, మేడి చరన్‌దాస్, శాంతికుమారి, సాయికృష్ణ, డొంగ్రి ప్రవీణ్, రమేష్, శ్యాంరావు, నాగేశ్వర్‌రావు, ఈర్ల సునీల్ పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



నవతెలంగాణ-కౌటాల

వంగ మహేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, గణపతి, కుర్మాదాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఓటర్ల ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మెరుగైన పీఆర్సీ సాధన కొరకు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పొందుట కొరకు, పెండింగ్ బిల్లులు మంజూరుకు పీఆర్టీయూ కషి చేస్తుందన్నారు. ఇందులో కౌటాల, చింతలమానెపల్లి మండల విద్యాధికారులు హనుమంతు, జైరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకేష్, జావిద్ అహ్మద్, రమేష్, హరికృష్ణ, హరీష్, నారాయణ, నానాజీ, సత్యనారాయణ , రాకేష్ గుప్తా, నారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలోని పోలీస్ విభాగంలో ఎస్సైగా పనిచేసి పదవి విరమణ పొందిన సుధాకర్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సై సుధాకర్ బాధ్యతగా విధులు నిర్వర్తించారని, ఉద్యోగికి చేసిన సేవలే గుర్తింపునిస్తాయన్నారు. పదవి విరమణ అనంతరం శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఇందులో ఇన్‌స్పెక్టర్లు రాణాప్రతాప్, పెద్దయ్య, అంజన్న, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయ శంకర్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, సీసీ కిరణ్ ఆర్ఎస్ఐ ఓదెలు, పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు స్వామి, సూపరింటెండెంట్స్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు, వారి స్వయం సమృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు డీఆర్డీఓ దత్తారం అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఆర్డీఓ కార్యాలయంలో ఆసిఫాబాద్, వాంకిడి, రెబ్బెన సీసీలు, వీఓఏలతో శ్రీనిధి పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ మహిళా సంఘాల్లో సభ్యురాలుగా ఉండేలా చూడాలన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలన్నారు. తక్కువ వడ్డీరేటు రుణాలు పొందడంలో, తిరిగి చెల్లించడంలో ముందుండాలన్నారు. ఇందులో ఏపీడీ రామకష్ణ ఆర్ఎం శ్రీనివాస్, డీపీఎంలు అన్నాజీ, యశోద, యాదగిరి, సారయ్య, ఏపీఎంలు వివిధ మండలాల సీసీలు పాల్గొన్నారు.

సూచనలు పాటించి.. దిగుబడులు సాధించాలి

నవతెలంగాణ-నస్పూర్



మామిడి తోటలలో రైతులు సూచనలు పాటించి అధిక మొత్తంలో దిగుబడులను సాధించాలని ఉద్యానవన పట్టు పరిశ్రమ, అధికారి అనిత తెలిపారు. శనివారం వివిధ గ్రామాల్లోని మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి తోటలు పూత దశలో ఉన్నాయని తేనే మంచు పురుగు పట్టి పూత, పిందె రాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బోరాన్, ప్లానోఫిక్స్ పిచికారీ చేయాలన్నారు. బోరాన్ లోపం ఉన్న మామిడి తోటల్లో పూత బాగా వచ్చినా బలహీకరణ సరిగా జరగకపోవడం వల్ల పిందే ఎదుగుదల సరిగా ఉండదని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-లక్షెట్టిపేట



లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్‌గా మారుతి ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.. మంచిర్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న మారుతి ప్రసాదనను లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ మేనేజర్ రాజశేఖర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై బీఆర్ఎస్ నాయకులు కావాలని ఫోన్ చేసి రెచ్చగొట్టే మాటలు మాట్లాడే విధంగా వీడియో క్లిప్ పెట్టి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అసత్య ప్రచారాలను మానుకోవాలని లంబాడ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీర నందు నాయక్ అన్నారు. జన్నారం ప్రెస్‌క్లబ్‌లో పత్రిక విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తిపై, అతనికి సహకరిస్తున్న బీఆర్ఎస్ నాయకులను గుర్తించి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి, కవ్వాల్ మాజీ సర్పంచ్ శేషారావు, ధర్మ నాయక్, రవి నాయక్, బన్సీలాల్, లింబా నాయక్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా తుంగపిండి రాజలింగం



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి మున్సిపల్ కమిషనర్‌గా తుంగపిండి రాజలింగం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాజలింగం ఇది వరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తుండగా ఇక్కడికి కమిసనర్‌గా బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఇందులో డిప్యూటీ ఇంజనీర్ ఎం సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, రెవెన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వి శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు ఏ రాణి, డి లక్ష్మీ రాజు, బంగారు శ్రీనివాస్, ఏ రాజేందర్ పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా గద్దర్ జయంతి



నవతెలంగాణ-జన్నారం

ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిడత వర్గాలకు సమ న్యాయం కోసం తన ఆట పాటల ద్వారా జీవితాంతం పోరాటం చేసిన విప్లవ కవి, ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్ తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన ప్రజా కవి ప్రజా గాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మాల మహానాడు మండల అధ్యక్షుడు దాముక కరుణాకర్, ఏఎంసీ, వైస్ చైర్మన్ ఫసి ఉల్లా, మాజీ మండల అధ్యక్షుడు జక్కుల సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్, నాయకులు సుభాష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మిక్కిలినేని రాజశేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు సరికాదు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

బీఆర్ఎస్ నాయకుల మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నయాకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గురునానక్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఒరిగిందేమి లేదని కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు ప్రజలకు కళగా ఉన్న మాతాశిశు ఆస్పత్రి, జనరల్ ఆస్పత్రి, లక్సెట్టిపేట గవర్నమెంట్ స్కూల్, దండేపల్లిలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, సయ్యద్ షాహిద్ అలీ, తోట రవి, సూరం చంద్రమౌళి, మడిపెల్లి స్వామి, అమీర్, హాజీ, రాజు, గోపతి రమేష్, ఉత్తూరి రవీందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-లక్షెట్టిపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీజీటీఏ)2025 డైరీని కళాశాల ప్రిన్సిపాల్ డా సంతోష్ మహాత్మా శుక్రవారం అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జోనల్ సెక్రటరీ జాడి శంకరయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డా తన్నీరు సురేష్, సభ్యులు డా తిరుపతి, డా సంతోష్, ప్రేమలత, నాగేశ్వర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత పాటించు.. క్షేమంగా జీవించు..!

● ముగిసిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



నవతెలంగాణ-మంచిర్యాల

రోడ్డు భద్రత నిబంధనలు పాటించు క్షేమంగా జీవించు అంటూ జిల్లా వ్యాప్తంగా జనవరి 1 నుండి ప్రారంభం అయిన జాతీయ రోడ్డు రక్షణ మాసోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఇ క్రమంలో రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్లకు ఇరు వైపులా ఉన్న అడ్డంకులను తొలగిస్తూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై వెళ్లే వాహన దారులను నిలిపి రోడ్డు రక్షణ భద్రత నియమాలను పాటించాలని కోరారు. మీ క్షేమమే మా ధ్యేయం అంటూ తలకు హెల్మెట్ లను పెట్టి అవగాహనా కల్పించారు. ర్యాలీలు నిర్వహించి, పాఠశాలల్లో విద్యార్థులకు, జన సంద్రం ఉన్న ప్రాంతాల్లో మహిళలకు ఉద్యోగులకు రోడ్డు సేఫ్టీ నియమాలపై అవగాహన కల్పించారు. చౌరస్తా ల వద్ద ఫ్లెక్సీలు పోస్టర్లు ఏర్పాటు చేశారు. సామజిక మాధ్యమాలు, కళాజాత బృందాలతో ప్రదర్శనలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనికులు చేసి మందు బాబులకు కౌన్సిలింగ్‌లు నిర్వహించారు.

నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోండి

వాహన దారులు హెల్మెట్ వాడడమే శ్రీరామ రక్షా, సీటు బెల్టు పెట్టుకొని వాహనాన్ని నడపాలని సూచించడం లాంటివి చేశారు. అయినప్పటికీ చాల మంది వాహన దారుల్లో పెద్దగా మార్పు రావడం లేదు, నిత్యం రోడ్లపై సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ, హెల్మెట్ ధరించకుండా, సీటు బెల్టు పెట్టుకోకుండానే వాహనాలు నడుపుతున్నారు. సీటు బెల్ట్ లేకున్నప్పటికీ ప్రమాదం జరిగితే తలకే ఎక్కువ గాయలయ్యే అవకాశం ఉంది. పోలీసులు రవాణా శాఖ అధికారులు రోడ్డు ప్రమాదల నివారణకు ఎన్ని కొత్త కార్యక్రమాలు తీసుకు వచ్చిన వాటిని పాటించాల్సింది ముఖ్యంగా ప్రజలే. మద్యం తాగి వాహనం నడపడం, కారు, టూ వీలర్ వాహనాలను అతి వేగంగా నడపడం హెల్మెట్ సీటు బెల్టు వాడక పోవడం తోనే ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని అధికారులు చెప్పున్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని అధికారులు కోరుతున్నారు.

అవగాహనాతో ప్రమాదాల నివారణ



బి సత్యనారాయణ, ట్రాఫిక్ సీఐ మంచిర్యాల

అవగాహనతోనే ప్రమాదాల నివారణ సాధ్యం అవుతుంది. పోలీసులు రవాణా శాఖ అధికారులు తెలిపిన రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించి ప్రాణాలు కాపాడుకోండి. రోజు రోజుకు రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారి సంఖ్య పెరగడం అనేది అందరిని కలచి వేస్తుంది. అవగాహనా లేక పోవడం తోనే ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి. గత నెల రోజులుగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించాం. ప్రజలను చైతన్య పరచడంతో పాటు డ్రైవర్లకు అన్ని రకాల అవగాహన కార్యక్రమాలు చేపట్టాం. మద్యం తాగి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడంలాంటివి చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం.

టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయాలి



● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-జన్నారం

కవ్వాల్ టైగర్ జోన్‌లో అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్‌లో వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులతో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కవ్వాల్ టైగర్‌జోన్ విధించిన ఆంక్షలతో జన్నారం, కడెం దస్తురాబాద్ ఖానాపూర్, ఉట్నూర్ ఇంద్రవెల్లి మండలాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. భారీ వాహనాల రాకపోకలు నిషేధించడంతో ఇక్కడ చిన్నచితక వ్యాపారాలు సాగడంలేదని అన్నారు. టైగర్ జోన్‌తో అభివృద్ధి ఏమో కానీ ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాత్రి వేళల్లో అత్యవసర సమయాల్లో మండలానికి రావాలంటే ఇతర దేశాలకు వెళ్లడానికి పాస్‌పోర్ట్ లాగా ఆధార్ కార్డు చూపించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. కుల సంఘాలు ప్రజా సంఘాలతో కలిపి, ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కమిటీ ద్వారా టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయడానికి కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులకు వినతి పత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కనికారం అశోక్, కాంగ్రెస్ నాయకులు సుభాష్‌రెడ్డి, మిక్కిలినేని రాజశేఖర్, మోహన్‌రెడ్డి, ఫసియుల్లా, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సోహెల్షా, నాయకులు అజ్మత్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రియాజుద్దీన్, సామాజిక ఉద్యమకారుడు వీరాచారి, సులువ జనార్ధన్, నాయకులు ఫజల్ ఖాన్, తాళ్లపల్లి రాజేశ్వర్, భరత్ కుమార్, ఇందయ్యా, ముత్యం సతీష్, కొండ గొర్ల లింగన్న పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



నవతెలంగాణ-జైపూర్

నేరాలను నియంత్రించడంలో ఎంతగానో ఉపయోగకరమైన సీసీ కెమెరాల ఏర్పాటుకు వర్తక వ్యాపారులతో పాటు గ్రామస్థులు ముందుకు రావాలని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఐ శ్వేతతో కలిసి భీమారం పోలీస్ స్టేషన్ ఆవరణలో వ్యాపారస్థులు, గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంత అవసరమో రహదారి పొడవు ప్రధాన కూడలీలలో అత్యాధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అంతే అవసరమని అన్నారు. ఈ విషయంలో వర్తక వ్యాపారులతో పాటు గ్రామస్థులు తగు విధంగా స్పందించాలని కోరారు. వర్తక వ్యాపారులతో పాటు గ్రామస్థులు కొందరు కమిటీగా ఏర్పడి ఆధునిక సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాత్రి పూట వేగంగా వెలుతున్న వాహనాల నెంబర్లు సైతం ఇట్టే గుర్తించే సీసీ కెమెరాలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నందున వాటి సామర్థ్యం అనుగుణంగా అవసరమైన కెమెరాలు కొనుగోలుపై కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రధాన కూడలీలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అనుసందానం చేసి నేర నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలు గుర్తించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వర్తక వ్యాపారులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

కోలిండియ చైర్మన్ భర్తీకి అన్వేషణ

జైపూర్ : ఈ ఏడాది అక్టోబర్ 30న ప్రస్తుత కోలిండియా లిమిటెడ్ చైర్మన్ పీఎం ప్రసాద్ పదవీ విరమణ కానున్న సందర్భంగా కొత్త చైర్మన్ ఎంపికపై అన్వేషణ మొదలైంది. 2025న కొత్తగా చైర్మన్‌గా ఎంపికైన వారు పదవీ బాధ్యతలు చేపట్టాల్సి వుంటుంది. కోలిండియా చైర్మన్‌ను పబ్లిక్ ఎంపటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు ఎంపిక చేయనుండగా అర్హులైన వారి నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తుంది. 2025 ఫిబ్రవరి 25 వరకు అర్హులైన వారు కోలిండియా చైర్మన్ పదవికి ధరఖాస్తులు చేసుకోవాలని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు ప్రకటన విడుదల చేసింది.

ఎవరు అర్హులు..?

కోలిండియా చైర్మన్ పదవికి ఎవరు ధరఖాస్తు చేసుకోవాలి. ధరఖాస్తుదారు ఏదైనా ప్రముఖ సంస్థ నుంచి ఇంజనీరింగ్ గ్రాడ్యూయేట్, చార్టర్డ్ అకౌంటెంట్, కాస్ట్ అకౌంటెంట్, ఎంపీఏ, పీజీడీఐఎంతో పోస్టు గ్రాడ్యూయేట్ చేసి ఉండాలి.

అనుభవం కూడా అవసరమే..

ధరఖాస్తుదారుడు ఒక ప్రఖ్యాత పెద్ద సంస్థలో ఫైనాన్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, ప్రొడక్షన్, ఆపరేషన్స్, మార్కెటింగ్ లేదా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో 10 సంవత్సరాల్లో కనీసం 5 సంవత్సరాల అనుభవంతో పాటు ఎక్స్‌పోజర్ కలిగి ఉండాలి. బొగ్గు అండ్ మైనింగ్, విద్యుత్, ఉక్కు రైల్వేలలో అనుభవం ఉన్న వారికి అదనపు ప్రయోజనం ఉంటుంది.

ఎవరు దరఖాస్తు చేసుకోవాలి..

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు బోర్డులో పూర్తి కాల ఫంక్షనల్ డైరెక్టర్లతో సహా సాయుధ దళాలు, కేంద్ర అఖిల భారత సర్వీసులతో సహా కేంద్ర ప్రభుత్వ గ్రూప్ ఏ అధికారులు, ప్రభుత్వరంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థలకు చెందిన అధికారులు ధరఖాస్తు చేసుకోవచ్చు. అదేవిధంగా వార్షిక టర్నోవర్ రూ. 10 వేల కోట్లు అంతకంటే ఎక్కువ ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు వార్షిక టర్నోవర్ రూ. 10 వేల కోట్లు అంతకంటే ఎక్కువ ఉన్న ప్రయివేట్ రంగ కంపెనీ, లిస్టెడ్ కంపెనీల అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది.

పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మె అనివార్యం

నవతెలంగాణ-తాండూర్

పెండింగ్ వేదనాలు చెల్లించకుంటే తప్పని పరిస్థితిలో సమ్మె చేయాల్సి వస్తుందని బెల్లంపల్లి తాండూర్ ఎస్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు తెలిపారు. శుక్రవారం సమ్మె నోటీసును విడుదల చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం పెండింగ్ వేతనాలు విడుదల చేయడం లేదని తెలిపారు. 3 నెలల వేతనం పెండింగ్ ఉంటే కుటుంబాన్ని ఎట్లా సాకేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలపాటు వేతనము లేకపోవడంతో అప్పులు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. వేతనాలు నిలుపుదల చేయడంతో సంక్రాంతి వంటి పెద్ద పండుగలు సంతోషంగా జరుపుకోలేక పోయామని వాపోయారు. ప్రభుత్వం ఇందిరమ్మ రైతు భరోసా పథకం ప్రవేశపెట్టడంతో సెలవు దినాలలో పనిచేస్తూ టార్గెట్లను పూర్తి చేశామన్నారు. ప్రభుత్వ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్న తమకు భరోసా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు లేక మనస్తాపానికి గురై ఉద్యోగులు చనిపోతున్నారని తెలిపారు. న్యాయమైన కోరికలు పరిష్కారం 15 రోజులలో తీర్చని యెడల విధిలేని పరిస్థితులలో సమ్మెకు వెళ్తామని తెలియజేశారు.

బేటి బచావో-బేటి పడావో పథకంపై అవగాహన



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలం గుల్లకోట స్కూల్‌లో బేటి బచావో బేటి పడావో పథకంపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. మహిళా సాధికారక హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ మాట్లాడుతూ భేటీ బచావో-భేటీ పడావో పథకం, పీసీపీఎన్ డీటీ యాక్ట్ (గర్భస్థ శిశువు లింగనిర్ధరణ చట్టం) లింగ వివక్షత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఆన్‌లైన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, మహిళ హెల్ప్‌లైన్ 1930, సఖి సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డిజిటల్ ఎడ్యుకేషన్, పోలీస్ హెల్ప్ లైన్ 100, సీనియర్ సిటిజెన్ హెల్ప్ లైన్ నెంబర్ 14567, పోక్సో అక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, సుకన్య సమృదియోజనా, మిషన్ వాత్సల్య, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి, మహిళా సాధికారత, మొదలగు హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు. ఇ కార్యక్రమంలో రవికాంత్ రావు, నగధర్, తిరుపతి, పవన్, లావణ్య పాల్గొన్నారు.

మండల టాలెంట్ టెస్టుల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-తాండూర్

జడ్పీహెచ్ఎస్ తాండూరులో శుక్రవారం పూర్వం ఫిజికల్ సైన్స్ టీచర్స్ రాష్ట్ర శాఖ సూచనల మేరకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌కి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నుంచి ముగ్గురు చొప్పున 12 మంది పాల్గొన్నారు. టెస్టులో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ప్రథమ స్థానంలలో జడ్పీహెచ్ఎస్ అచలాపూర్‌కు చెందిన జస్వంత్ నిలిచారు. ద్వితీయ స్థానంలో వేచిని పాఠశాలకు చెందిన. కిరణ్, తృతీయ స్థానంలో తాండూర్ కేజీబీవీకి చెందిన వైష్ణవి నిలిచారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎస్ మల్లేశం, తాండూర్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, ఎఫ్‌పీఎస్‌టీ రాష్ట్ర బాధ్యులు విద్యాసాగర్ పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు తాండూర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మెమెంటోలు అందజేశారు.

ప్రజలకు చేసిన సేవలే స్థిరస్థాయిగా నిలుస్తాయి : డీపీఓ



నవతెలంగాణ-జన్నారం

విధి నిర్వాహణలో ప్రజలకు చేసిన సేవలే స్థిరస్థాయిగా నిలుస్తాయని డీపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ రాగూర్ శశికళ పదవి విరమణ సందర్భంగా పాల్గొని మాట్లాడారు. ముందుగా వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు, డీపీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, బదిలీపై వెళ్లిన ఈఓపీఆర్డీ రమేష్, ఎంపీడీఓ శశికళ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఉత్తమ ఎంపీడీఓగా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమే అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్య, వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు, లతా సరిత, శ్రీపాల్ వినోద్ కుమార్, కరుణ విశ్వశ్రీ వరలక్ష్మి, రమేష్, శ్రీకాంత్, మహేష్, విజయ్ కుమార్, రాహుల్ రమేష్, సాగర్, రాజేశ్వరి, లావణ్య మధు కుమార్ పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

శనివారం | ఫిబ్రవరి 01, 2025 | www.navatelangana.com

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్



పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ఎంపీఓ తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల కేంద్రంలోని ఎన్‌హెచ్-222 రోడ్డుకి ఇరువైపులా పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులచే తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ రోడ్డు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సానిటేషన్ సూపర్‌వైజర్లకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కైలాస్ రాథోడ్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మాల సంఘం ఆధ్వర్యంలో గద్దర్ జయంతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని మాల సంక్షేమ సంఘ భవనంలో దళిత బహుజన నాయకుడు గద్దర్ 77వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొప్పుల రమేష్, సంఘం సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గద్దర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో, గౌరవాధ్యక్షులు మేకల మల్లన్న, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్, గంపల ప్రభాకర్, ముల్కల రాజేశ్వర్, బేర దేవన్న మెట్టు కిరణ్, సింగరి అశోక్, పాశం రఘువేంద్ర పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. దాదాపు 40 సంవత్సరాల పాటు రిజర్వ్ పోలీసులో సేవలందించి, ఉద్యోగ విరమణ పొందిన భూపతి రమేష్ అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్‌కు జిల్లా ఎస్పీ కుటుంబ సమేతంగా ఎస్పీ క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించి, కుటుంబ సభ్యుల సమక్షంలో ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. సంక్లిష్టమైన విధులతో నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణలో వాటి కాపాడడానికి రిజర్వ్ సిబ్బంది తమదైన పాత్ర పోషిస్తూ ఉంటుందని తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందే అధికారి భూపతి రమేష్ ఏఆర్ ఎస్ఐ సతీ సమేతంగా, జిల్లా ఎస్పీ శాలువా, పూలమాలలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ నిత్యం వ్యాయామం చేస్తూ జీవించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్ అనుముల ఆశన్న, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సభ్యుల గిన్నెల సత్యనారాయణ, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండో జాతీయస్థాయి పోటీల్లో జిల్లాకు పతకాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినట్టు తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెలియా శివప్రసాద్, అన్నారపు వీరేష్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని యూసూఫ్‌గూడ ఇండోర్ స్టేడియంలో జనవరి 27 నుంచి 30వ తేదీ వరకు ఈ పోటీలు జరిగినట్టు పేర్కొన్నారు. క్యాడేట్లు, సీనియర్ కొరిగి, పూమ్సే విభాగంలో జిల్లాకు చెందిన వద్నాల శ్రీ, విద్మహి స్వర్ణ పథకం సాధించారని పేర్కొన్నారు. అలాగే గుంజి ఏంజెల్, విద్మహి, వదనల కీర్తన వెండి పథకం సాధించారని పేర్కొన్నారు. ఆకోజివార్ శృతి, రాథోడ్ వనిత, రేణుక, దివ్య, బొంపల్లి ప్రణయ్ కుమార్, షిండే అభి, గుంజి ఏంజెల్, మాస్టర్ వీరేష్, గొంగళి శివకుమార్ రజక పథకాలు సాధించారని పేర్కొన్నారు. జిల్లా నుంచి రెండు స్వర్ణ పథకాలు, మూడు వెండి పథకాలు, ఐదు రజత పతకాలు పలు ఈవెంట్స్‌లో పథకాలు సాధించారన్నారు. డైరెక్టర్ ఆకోజీవార్ శృతి, కోచ్, జాతీయ నిర్ణేతలు అన్నారపు వీరేష్, శృతి, కన్య మాధవి, రాథోడ్ వనిత పాల్గొన్నారు.

అదనపు ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-బోథ్

సొనాలలో అదనపు ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలని మండల నాయకులు శుక్రవారం ఎంపీడీఓ ఎల్.రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సొనాల గ్రామం జనాభా 2011 ప్రకారం 4వేల 433 జనాభా ఉందన్నారు. మరో ఎంపీటీసీ స్థానానికి అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే సొనాల ఎంపీటీసీ-2 స్థానం కేటాయించి సొనాల గ్రామ, మండలాభివృద్ధికి బాటలు వేస్తారని అన్నారు. 2024-25 సంవత్సరం ప్రకారం రెట్టింపు జనాభా పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, నాయకులు భీంరావ్ పాటిల్, పంచాక్షరి, మునీశ్వర్, సోమన్న, అమృత్‌రావు పాటిల్, భోజన్న, లంక విజయ్, ప్రేమ్‌రాజ్, రాజలింగు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-లోకేశ్వరం

వివిధ అనారోగ్య సమస్యలతో శస్త్ర చికిత్స చేసుకున్న వారికి బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేస్తోంది. అందులో భాగంగానే శుక్రవారం భైంసా పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన పది చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ అందజేశారు. కార్యక్రమంలో లోకేశ్వరం అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మహ్మద్ షఫీ, లోకేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ష ప్రసాద్, అష్ట శ్రీనివాస్, ఓం ప్రకాష్, శ్రీనివాస్, నరేందర్, మాజీ సర్పంచ్ ప్రకాష్, సదాశివ్ పటేల్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గురుకులాల్లో దరఖాస్తులకు నేడు చివరి రోజు

• 5వ తరగతిలో ప్రవేశాలు • కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2024-25



నవతెలంగాణ-ఇచ్చోడ

కార్పొరేట్ స్కూళ్లలో చేరాలంటే ఫీజు లక్షల్లోనే ఉంటుంది. గురుకుల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదువు, భోజనం, వసతి, అన్నీ ఉచితమే. సమర్థులైన సుదీర్ఘ అనుభవం కలిగిన ఉపాధ్యాయుల బోధనతో పాటు 24 గంటల పర్యవేక్షణ ఉంటుంది. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేందుకు హౌస్ మాస్టర్, హౌస్ పేరెంట్ వ్యవస్థ ఉంటుంది. ఐఐటీ, ఎంసెట్, నీట్, వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో నిపుణులు శిక్షణ అందిస్తారు. సెంట్రల్ యూనివర్సిటీలు నల్సార్, టీస్, తదితర ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా విద్యార్థులకు నిరంతరం మార్గ నిర్దేశం చేస్తారు. పాఠ్యాంశాలతో పాటు క్రీడలు యోగా ఫిజికల్ ఎడ్యుకేషన్ మార్షల్, ఆర్ట్స్, లలిత కళలు తదితరాలపైనా అవగాహన కల్పిస్తారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేలా బహుమతులు అందిస్తారు. వీటన్నిటితో పాటు విద్యార్థులకు పోషకాహారం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం ఇతర సౌకర్యాలు కల్పిస్తారు.

దరఖాస్తులకు ఆహ్వానం..

2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు ఉమ్మడి పరీక్ష టీజీ గురుకులాల టెస్ట్ 2024-25 దరఖాస్తుకు చివరి ఫిబ్రవరి 1కాగా నాలుగో తరగతి చదువుతున్న బాలబాలికల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. గురుకులంలో సీటు దొరుకుతే 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు ఆంగ్ల మధ్యమంలో విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుతాయి. జిల్లా యూనిట్ల ప్రవేశ పరీక్షలోని మార్కులను అనుసరిస్తూ రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకుంటూ సీట్లను భర్తీ చేస్తారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గురుకులాలు 47 పాఠశాలలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఎస్సీ 90 శాతం, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీలకు 10 శాతం, బాలికలు ఆదిలాబాద్, ఇచ్చోడ, కడెం, జామ్, కాగజ్‌నగర్, రెబ్బెన, లక్షెట్టిపేట, చెన్నూర్, మందమర్రి, బెల్లంపల్లి, బాలుర ముధోల్, భైంసా, ఆసిఫాబాద్, సిర్పూర్(టి), జైపూర్, కోటపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, కాసిపేట, ఇచ్చోడ, గిరిజన గురుకులాలు ఎస్టీలకు 90 శాతం ఎస్సీ, బీసీ, ఓసీ మైనార్టీలకు 10 శాతం, బాలబాలికలు బెల్లంపల్లి, నిర్మల్, బాలికలు ఆసిఫాబాద్, ఇచ్చోడ, తిర్యాని, బోథ్, సిర్పూర్, జైనూర్, ఇంద్రవెల్లి, బాలురు ఇచ్చోడ, ఆదిలాబాద్, కెరమెరి, ఉట్నూర్, నిర్మల్, జ్యోతిరావు పూలే గురుకులాలు బీసీలు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ, ఓసీ మైనార్టీలకు 10 శాతం, బాలికలు ఆదిలాబాద్, ఖానాపూర్, తాంసి, కాగజ్‌నగర్, మందమర్రి, బెల్లంపల్లి, బాలురు జైనథ్, ఆసిఫాబాద్, లక్షెట్టిపేట, మంచిర్యాల, లక్ష్మణచాంద, కుభీర్,

అర్హతలు...

2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో విద్యార్థి 4వ తరగతి చదువుతూ ఉండాలి. వయసు జనరల్ బీసీ విద్యార్థులకు 9 నుంచి 11 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండేళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుంది.

ఆదాయపరిమితి..

2024-25 ఆర్థిక సంవత్సరంలో విద్యార్థుల తల్లిదండ్రులు సంరక్షకుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1లక్షా 50వేలు మించరాదు. పట్టణ ప్రాంతంలో రూ.2లక్షలు మించరాదు. సైనిక ఉద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి నిబంధన వర్తించదు.

దరఖాస్తు విధానం...

అభ్యర్థులు టీజీసెట్.సీజీజీ.గావ్.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేటప్పుడు విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల మొబైల్ నెంబర్ ఇవ్వాలి. సంబంధిత జిల్లా పేరు, ఆధార్ నెంబర్ నమోదు, చేసి ప్రవేశ పరీక్ష రుసుము రూ.100 చెల్లించి, నెట్ బ్యాంకింగ్ క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు ద్వారా ఐడీ నెంబర్ దరఖాస్తు ఫారం కనిపిస్తుంది. ఆ ఫారంలో అన్ని వివరాలు నింపాలి. పరీక్ష ఫిబ్రవరి-23న ఉంటుంది. దానికి పది రోజుల ముందు నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఒకసారి దరఖాస్తు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన తర్వాత ఎలాంటి అవకాశం ఉండదు. దరఖాస్తు అప్‌లోడ్ చేయడానికి ముందే సరి చూసుకోవాలి.

అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ ప్రభుత్వం, గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణీ ఆధ్వర్యంలో కార్పొరేట్ పాఠశాల, కాళాశాలకు దీటుగా మెరుగైన విద్యా, క్రీడలు, భోజన వసతి అందిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీల విద్యార్థులకు సువర్ణ అవకాశం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

- ఆర్.గోవర్ధన్, తెలంగాణ గిరిజన బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్



యూటర్న్ ఏర్పాటు చేయాలని రాస్తారోకో



నవతెలంగాణ-ముధోల్

మండలంలోని తరోడా తండ గ్రామస్తులు రోడ్డుపై యూటర్న్ ఏర్పాటు చేయాలని శుక్రవారం భైంసా-బాసర రహదారిపై రాస్తారోకోకు దిగి తమ నిరసన వ్యక్తం చేశారు. భైంసా నుంచి వయా పకీరాబాద్ బోధన వరకు సుమారు 50కిలోమీటర్ల పొడుగున నిర్మిస్తున్న 161బి, డబుల్ రోడ్డు పనుల్లో భాగంగా ముధోల్ తరోడా గ్రామాల మధ్య తరోడా తండకు వెళ్లే మార్గం వద్ద యూటర్న్ ఏర్పటు చేయాలని తండావాసులు డిమాండ్ చేశారు. తాము వెళ్లాలంటే కిలోమీటర్ చుట్టూ తిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు కాంట్రాక్టర్ విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు కచ్చితంగా రోడ్డుపైన యూటర్న్ ఏర్పాటు చేసినట్లయితే సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. సుమారు 25 నిమిషాల పాటు రోడ్డుపై రాస్తారోకో చేయడంతో ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై సంజీవ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను శాంతింప చేసే ప్రయత్నం చేశారు. తమ గ్రామంలో 50 కుటుంబాలకు గాను 300 మంది జనాభా, 200ఓటర్లు ఉన్నారని అను నిత్యం పని కోసం రాకపోకలు కొనసాగిస్తామని దీనిలో భాగంగా యూటర్న్ ఏర్పాటు చేయకపోవడంతో సుమారు ఒకవైపు కిలోమీటర్ మరో పక్క అర కిలోమీటర్ తిరిగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు కచ్చితంగా యూటర్న్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడంతో సీఐ తమ కోరిక మేరకు సంబంధించి అధికారులతో మాట్లాడి తమకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పడంతో ఆందోళనకారులు శాంతించారు. దీంతో సీఐ, ఎస్సైలు ఇరువైపులా ఆగిపోయిన వాహనాల ట్రాఫిక్ క్లియర్ చేశారు. కార్యక్రమంలో తండవాసులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు ఫిబ్రవరి12 వరకు పొడిగింపు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

దివ్యాంగులు జీవనోపాధి పొందాలనే ఉద్యేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ప్రవేశపెట్టిన దివ్యాంగులకు ఉపాధి, పునరావాస పథకం దరఖాస్తు గడువు ఫిబ్రవరి12 వరకు పెంచుతున్నట్టు ఇన్‌చార్జ్ జిల్లా సంక్షేమ అధికారి ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా రూ.50వేల సబ్సిడీతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి మన జిల్లాకు 21 యూనిట్లు ద్వారా రూ.10.50 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హులైన దివ్యాంగులు టీజీఓబిఎంఎంఎస్.సీజీజీ.గావ్.ఇన్ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారునికి 21 నుంచి 55 సంవత్సరాల వయస్సు ఉండి, కనీసం 40 శాతం పైన దివ్యాంగత్వం, గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ పరిమితి రూ.1.5 లక్షలలోపు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షలులోపు ఉన్నవారు అర్హులన్నారు. అభ్యర్థులు గత 5 సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ లేదా మరే ఇతర శాఖ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుంచి సబ్సిడీ పొంది ఉండకూడదన్నారు. జిల్లా స్థాయి సెలక్షన్ కమిటీ ద్వారా అర్హులైన వికలాంగులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకై జిల్లా ఇన్‌చార్జీ సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎఫ్-17 రెండవ అంతస్తు కలెక్టర్ కార్యాలయంలో అన్ని కార్యాలయ పని వేళలో సంప్రదించాలన్నారు.

తహసీల్దార్ ఉద్యోగ విరమణ సన్మాన సభ



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గుంజల శంకర్ గత కొంత కాలంగా తహసీల్దార్‌గా విధులు నిర్వహించి, శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. వారికి స్థానిక పద్మావతీ కళాశాలలో ఎంపీ గోడం నగేష్, అడిషనల్ కలెక్టర్ కే శ్యామలదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్ కార్యక్రమానికి హాజరై ఉద్యోగ విరమణ పొందిన గుంజల శంకర్ సన్మాంచారు. ఈ కార్యక్రమానికి పలు మండలాల తహసీల్దార్లు, మండల నాయకులు హాజరై మాట్లాడారు. మండలంలో గత కొంత కాలం నుంచి విధులు నిర్వర్తించిన తహసీల్దార్ ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూశారు. దీంతో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు సేవల అందించిన, అధికారులకు ప్రజల గుండెల్లో గుర్తు ఉంచుకుంటారని అన్నారు. అదే విధంగా ఉద్యోగ విరమణ పొందిన శంకర్ కుటుంబ సభ్యులతో గడపాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, బీఆర్ఎస్ యూత్ కన్వీనర్ డుబ్బుల చంద్రశేఖర్, నాయకులు చిల్కూరి భూమన్న, నానం రమణ, అల్కె గణేష్, కొత్త శంకర్, మేకల వెంకన్న, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నాణ్యమైన విజయ డెయిరీ ఉత్పత్తులను ఆదరించాలి

• బస్టాండ్‌లో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విజయ డెయిరీ ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉంటాయని ప్రజలు వాటిని ఆదరించాలని, జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్‌ను ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవీయతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలకు పలు సూచనలు చేస్తు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మహిళ శక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళ సంఘాలకు రుణాలు అందించి వ్యాపారాల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే బస్టాండ్‌లో విజయ డెయిరీ పార్లర్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విజయ డెయిరీ పదర్థాలు ఎంతో నాణ్యమైనవిగా ఉంటాయని, వీటిని ఆదరిస్తే మరింత మందికి ఉపాధి లభించేలా అవుట్ లెట్స్ ఏర్పాటు చేయొచ్చని తెలిపారు. వచ్చిన వ్యాపార అవకాశాలను వినియోగించుకుంటు మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ డీడీ మధుసుధన్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం ప్రణీత్, డీఎం కల్పన, మున్సిపల్ కమిషనర్ సీవీఎస్ రాజు, విజయ డెయిరీ మేనేజర్ తుషార్, కార్యాలయ అసిస్టెంట్ ఉశన్న ఉన్నారు.

రైతులు సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

రైతులు తమ బంజరు భూములు, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చని విద్యుత్‌శాఖ ఎస్ఈ బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ రెడ్కో సంస్థ అర్హతగల లబ్ధిదారుల నుంచి సోలార్ ప్లాంట్ పెట్టుకోవడానికి ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. 4000 ఏండబ్ల్యూ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు, రైతు సమూహాలు, నీటి వినియోగదారుల సంఘాలు, సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాలు, పంచాయతీలు, గ్రామ సంస్థలు, మండల సమాఖ్యలు, డెవలపర్స్ అర్హులని పేర్కొన్నారు. 33/11 కెవి సబ్ స్టేషన్‌కి దగ్గర భూములు ఉండటం వలన తరలించే లైన్ ఖర్చులు తక్కువవుతాయని తెలిపారు. 500 కేడబ్ల్యూ నుంచి 2 ఏండబ్ల్యు వరకు ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని, రైతులకు సూచించారు. ఒక మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవడానికి 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయించిన టారిఫ్ ప్రకారం ఉత్పత్తి చేయబడిన విద్యుత్తును కొనుగోలు చేస్తుందని తెలిపారు. బంజరు భూములు, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను ఆదాయ వనరులుగా మార్చుకొని, 25 సంవత్సరాల పాటు రైతులు నిలకడైన ఆదాయము పొందేందుకు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఆసక్తి గల రైతుల డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.రెడ్కో.తెలంగాణ.గావ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా లాగిన్ కావాలని, ఫిబ్రవరి-22వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఇతర సమాచారం కొరకు టీజీ రెడ్కో డీజీఎం 6304903933, జీఎం 9000550974 నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని లక్కారం గ్రామంలో శుక్రవారం ఆత్రం సుధాకర్‌రావు దొర స్మారక రక్తదాన శిబిరం నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షుడు బొడ్డు కిరణ్ 33వ సారి రక్తదానం చేశారు. రక్తదానం చేయడంతో మరొక ప్రాణం కాపాడిన వాళ్లమవుతామని అన్నారు. రక్తందానం ఇవ్వడానికి యువత ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో విజయ్, గంగాధర్, ప్రభాకర్, రాజేష్ పాల్గొన్నారు.

కోతుల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కలమడుగు గ్రామంలో శ్రీపెల్లి రాజవ్వను కోతులు తీవ్రంగా గాయపరిచాయి. అదే మహిళను గత 15 రోజుల క్రితం కూడా ఒకసారి దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అప్పుడు ఆమె ప్రథమ చికిత్స చేయించుకుంది. మళ్లీ శుక్రవారం ఆమెపైనే దాడి చేసి తలపై తీవ్ర గాయాలు చేయడంతో, శ్రీపల్లి రాజవ్వను స్థానిక మాజీ ఎంపీటీసీ స్వదేశీరావు, లక్షెట్టిపేట ఆస్పత్రికి తరలించి చికిత్సను చేయించారు. అలాగే గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో తన సొంత ఖర్చులతో కోతుల బోను తెప్పించి గ్రామంలో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలమడుగు గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో, అటవీ అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి గ్రామ ప్రజలను కాపాడాలని కోరారు.

పెద్దనపల్లి శివారు ప్రాంతాల్లో పులి సంచారం

కాసిపేట : మండలంలోని పెద్దనపల్లి శివారులో శుక్రవారం పెద్దపులి సంచరించింది. బెల్లంపల్లి, కాసిపేట మధ్య సింగరేణి ఆధ్వర్యంలో నూతనంగా వేస్తున్న రోడ్డు మార్గంలోని దుబ్బగూడెం లేవుట్ కాలనీలోని పెద్దమ్మ గుడి సమీపంలో పెద్దపులి సంచరించినట్లు స్థానికులు చూసి సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ అధికారులు పరిశీలించి పాదముద్రలను గుర్తించి పెద్దపులిగా నిర్ధారించారు. గురువారం బుగ్గగూడెం శివారులో సంచరించిన పెద్దపులి శుక్రవారం ఆలయం సమీపంలో నుంచి బెల్లంపల్లి కన్నాల నీలగిరి చెట్ల దిశగా సంచరించింది. అటుగా వెళ్తున్న పులిని ఫారెస్ట్ అధికారులు ప్రత్యక్షంగా చూశారు. అటు నుంచి పెద్దపులి పెద్దనపల్లి శివారులోని దుబ్బగూడెం లేవుట్ కాలనీ పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో సంచరించింది. గ్రామాల అతి సమీపంలోనే పెద్దపులి సంచరిస్తుండడంతో గ్రామాల ప్రజలు, స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో జనాల రాకపోకలు అధికంగా ఉంటుండడంతో అధికారులు అటుగా వెళ్లే ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని ముందస్తు సమాచారం ఇచ్చారు. డప్పు చాటింపు వేయించారు.

ఆర్చరీలో రామగుండం కమిషనరేట్‌కు మూడు మెడల్స్

నవతెలంగాణ-జైపూర్



కరీంనగర్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గెమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆర్ఐ ఎంటీటీ సంపత్ మూడు మెడల్స్ సాధించారు. కాళేశ్వరం జోన్ తరపున ప్రాతినిధ్యం వహించిన ఆయన ఆర్చరీలో రిక్వార్ విభాగంలో సిల్వర్, మరో రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు రామగుండం కమీషనరేట్ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని మూడు మెడల్స్ సాదించిన సంపత్‌ను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ అభినందించారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా కాల్వ నరేష్

నవతెలంగాణ-సారంగాపూర్

బీజేపీ మండలాధ్యక్షుడిగా కాల్వ నరేష్‌ను నియమిస్తూ శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం మండలాధ్యక్షులు నరేష్‌తో పాటు మండల నాయకులు ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షులు నరేష్ మాట్లాడారు. తనను అధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారయణగౌడ్, మేడిసెమ్మి రాజు, కర్బె విలాస్, పథాని నర్సయ్య, మధుకర్, మహేష్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు విద్యార్థుల పాదపూజ

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

సోన్ మండలంలోని కడ్తాల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం వల్ల సమాజంలో వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని గుంజాల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కుమ్ర సావిత్రిబాయి(70) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. దీనితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేండ్ల కింద ఎంపీటీసీగా, ఐదేండ్ల కింద సర్పంచ్‌గా కొనసాగారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, మూడేండ్ల కింద గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు తెచ్చి పెట్టారు. మాజీ సర్పంచ్ మృతి పట్ల పలువురు ప్రజాసంఘాల ఆదివాసీ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

స్టాళ్లను తిలకించిన కలెక్టర్, ఎస్పీ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతరలో ఏర్పాటు చేసిన ఐసీడీఎస్, ఐకేపీ, గిరిజన హస్తకళలు, దరఖాస్తుల స్వీకరణ, పశు వర్ధకశాఖ, జీసీసీ తదితర శాఖల ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఇప్పపువ్వు లడ్డు, గారెలను ఆస్వాదించారు. ఆదివాసీ చేతివృత్తి వారు తయారు చేసిన నెమలి ఈకల టోపీ, రోకలిని తలకు ధరించారు. ఈ సందర్భంగా వారి వెంట ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్, ఏఎస్పీ కాజల్ సింగ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండల కేంద్రానికి చెందిన సూది నందు, సూది వినాయక్ తండ్రి సూది రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీ గోడం నగేష్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ మేకల వెంకన్న, నానం రమణ, అల్కె గణేష్, తాటిపెల్లి రాజు, చట్ల విలాస్, ఎట్టం రాములు పాల్గొన్నారు.

బుడుందేవ్‌కు పూజలు చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో కొలువుదీరిన ఆదివాసుల ఆరాధ్య దైవం బుడుందేవ్‌కు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్సీ దండె విట్టల్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

- ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

నవతెలంగాణ-మంచిర్యాల





జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులు డాక్టర్ల నిర్లక్ష్యంతో మృతి చెందినదని శుక్రవారం ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే దండేపల్లి మండలం కన్నెపల్లికి చెందిన ముత్తెం రాజేశ్వరి(55) గుండె సమస్యతో గురువారం జిల్లా కేంద్రంలోని టచ్ ఆస్పత్రిలో చేరింది. పరీక్షించిన వైద్యులు గుండెకు రెండు స్టంట్స్ వేసి చికిత్స అందించే క్రమంలో శుక్రవారం చని పోయిందని, డబ్బులు కట్టక పోవడంతో స్టంట్ వేయకుండా ఆసుపత్రి యాజమాన్యం గంట పాటు ట్రీట్మెంట్‌ను ఆపారని బాధితులు ఆరోపిస్తు డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందంటూ హాస్పిటల్ ఎదుట కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోగి తరుపు బంధువులతో మాట్లాడి ఆందోళన విరమించేలా చేశారు. పేషెంట్‌ను పరీక్షించిన అనంతరం కుటుంబ సభ్యులకు డెత్ రిస్క్‌పై కౌన్సిలింగ్ నిర్వహించి వారి అంగీకారంతోనే స్టంట్స్ వేసి చికిత్స అందించే క్రమంలో మృతి చెందిందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి



నవతెలంగాణ-మంచిర్యాల

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని డీఈఓ ఎస్ యాదయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో హాజీపూర్, బీమారం, నస్పూర్, చెన్నూర్, దండేపల్లి, మందమర్రి, జైపూర్, లక్సెట్టిపేట మండల ప్రభుత్వ, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల ప్రదానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అన్ని పాఠశాలల్లో సిలబస్ పూర్తి అయినందున ఫిబ్రవరి 1 నుంచి రివిజన్ క్లాసులు నిర్వహించాలని సూచించారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఫిబ్రవరిలో నిర్వహించే గ్రాండ్ టెస్ట్ మార్చిలో నిర్వహించే ప్రీ ఫైనల్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలనీ సూచించారు. ప్రభుత్వ పరిక్షల అదనపు కమిషనర్ దామోదర్ రావు, జిల్లా కార్యదర్శి కొండు బీమ్‌రావు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-నస్పూర్



లేఅవుట్ ప్లాట్ల క్రమబద్దీకరణకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్-2020లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్లు, నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రక్రియను ఫిబ్రవరి 20వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వార్డుల నుంచి ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని, బయో మైనింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో రూ.10 లక్షల నిధులతో కంపోస్ట్ షెడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ సమన్వయంతో వార్డులలో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా నిల్వచేసి అందించేలా వివరించాలని తెలిపారు.

సూరిబాబుపై కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-తాండూర్

మహిళ తహసీల్దార్‌ను కించపరిచే విధంగా వ్యవహరిస్తూ మెజిస్ట్రేట్ స్థాయి అధికారి విధులకు ఆటంకం కలిగించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబుపై పోలీసులు కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో అక్రమ నిర్మాణాలు కూల్చి వేస్తున్న అధికారుల విధులకు అడ్డు తగిలి వారిపట్ల దురుసుగా ప్రవర్తించినందుకు సూరిబాబుపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమక్షంలో అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ కార్యనిర్వాహక పనులకు అడ్డుపడిన సూరిబాబుపై వీడియో రికార్డు ఆధారంగా కేసు నమోదు చేయాలని రిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఆడెపు అరుణ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు సబ్బని అరుణ్, మైనారిటీ అధ్యక్షుడు అలీ భాయ్, పార్టీ సీనియర్ నాయకులు మద్దెల గోపి, దాసరి సతీష్, రంగ మహేష్, డగం చరణ్, శ్రీనివాస్, రొషన్, సురేష్ పాల్గొన్నారు.

పరీక్షల్లో బాలికల ప్రతిభ

నవతెలంగాణ-జైపూర్



మండల స్థాయిలో నిర్వహించిన భౌతిక రసాయన ప్రతిభా పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో విద్యార్థినులే విజేతలుగా నిలిచారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో భౌతిక రసాయన ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక పాఠశాల విద్యార్థులతో పాటు కేజీబీవీ భీమారం, జిల్లా పరిషత్ పాఠశాల షెట్‌పల్లి, జిల్లా పరిషత్ పాఠశాల ఇందారం నుండి విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 12 మంది విద్యార్థులు భౌతిక రసాయన ప్రతిభా పరీక్షల్లో పాల్గొనగా జైపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని నక్షత్ర మొదటి స్థానంలో నిలిచింది. కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు అక్షర ద్వితీయ స్థానం రిషిత తృతీయ స్థానంలో నిలిచినట్లు జైపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోధ్యాయులు నాగోతు శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంబోజు సత్తయ్య, కొంతం సుదర్శన్, దనిశెట్టి తిరుపతి, రమేష్, విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 3వ తేదీ వరకు నస్పూర్‌లోని కేజీఏ డిఫెన్స్ అకాడమీ గ్రౌండ్‌లో అండర్-15 బాల బాలికల రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, అవునూరి మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి భీమిని రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు శనివారంలోగా మొబైల్ 9492844476 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. సుమారు 25 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

3న క్షయ నిర్మూలనపై ఆర్ఎంపీలకు అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3న పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ మాల సంఘ భవనంలో క్షయ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత తెలిపారు. శుక్రవారం ఆర్ఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సుమలతను కలిసి క్షయ నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 3న నిర్వహించే సదస్సులో ఆర్ఎంపీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపీ అసోసియేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు రామోజీ వీరాచారి, ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కావటి రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బోజారెడ్డి సుభాష్‌గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి గజానన్ చౌహన్ పాల్గొన్నారు.

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సంబంధించి, దివ్యాంగ ధృవీకరణ కొరకు ఫిబ్రవరి నెలకు సంబంధించి సదరం క్యాంపుల తేదీలు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి ప్రకటించారు. ఈ నెల 18, 20న ఆర్థో అంగవైకల్యం, సీపీఏ, 28న వినికిడి, 25న మానసిక వికలాంగుల, 13న కంటి సంబంధిత శిబిరాలు ఉంటాయన్నారు. స్లాట్ బుక్ బుక్ చేసుకుని వెయిటింగ్ లిస్టులో ఉండి మొబైల్ ఫోన్లకు సమాచారం అందిన వారు మాత్రమే సదరం క్యాంపులకు ఉదయం 9 గంటలకు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో హాజరు కావాలన్నారు.

రెండు గ్రామాలకు కలిపి ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-బోథ్

కుచులాపూర్, పిప్పల్‌ధరి గ్రామాలకు కలిపి ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు శుక్రవారం ఎంపీడీఓ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కుచులాపూర్, పిప్పల్‌ధర్ రెండు గ్రామాలకు కలిపి విలీనం చేసి ఎంపీటీసీ స్థానాన్ని కనుగుట్టలో కలపడం సరైంది కాదన్నారు. ఆ రెండు గ్రామాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. పాత విధానంలో పొచ్చర, కుచులాపూర్, పిప్పల్‌ధర్, గ్రామాన్ని ఉంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బండారి శ్రీధర్ రెడ్డి, చంద్రమౌళి, దాసు, అంజయ్య, లక్ష్మణ్, సంతోష్, యనయ్య పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి ఆధ్వర్యంలో డీఎస్పీ జీవన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిశారు. ఇటీవల యువజన సంఘాల అధ్యక్షులు బాలశంకర్ కృష్ణపై కులం పేరుతో దూషించి, భయభ్రాంతులకు గురి చేసిన సామల ప్రశాంత్‌ని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విచారణ పేరుతో కాలయాపన చేయకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్న సామల ప్రశాంత్‌పై పోలీసులు వెంటనే స్పందించి చట్టపరంగా చర్యలతో పాటు రిమాండ్ చేయాల్సిందిగా విన్నవించారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న, కార్యనిర్వాహన అధ్యక్షులు నలగంటి నవీన్, నాయకులు చందాల రాజన్న, సందీప్ దాండ్గే, శశికాంత్, క్రాంతి కుమార్, ఈర్ల దయాకర్, గైని ప్రకాష్ ఉన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

ఈ నెల 15న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని లంబాడ జేఏసీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉథా నాయక్ తండాలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. పట్టణంలోని సేవాదాస్‌నగర్ జగదాంబ ఆలయం నుంచి సంత్ సేవాలాల్ మహారాజ్ పల్లకి శోభ యాత్ర ఉంటుందని, బంజారా ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నేతావత్ రామ్‌దాస్, గంగారాం నాయక్, లింబాజి నాయక్, ఆడే సురేష్ నాయక్, శేషరావు, ధర్మ నాయక్, మాణిక్‌రావు నాయక్, వసంతరావు నాయక్ పాల్గొన్నారు.

